జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం | 20 | జనవరి | 2026 ◆ పేజీలు : 4



# గూడెంలో కొనుగోలు రాజకీయాల చర్చ...

● అప్పట్లో అసెంబ్లీ.. ఇప్పుడు కార్పొరేషన్.. ● మొదటిగా.. బాధ్యతల పేరుతో ఇక్కడే మకాం ● చివరికి.. బేరాల పేరుతో రాజకీయాలు

కొత్తగూడెం జిల్లా కేంద్రంలో మళ్లీ కొనుగోలు రాజకీయాలు మొదలవుతున్నాయన్న చర్చ ఊపందుకుంది. కార్పొరేషన్ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో రాజకీయ నాయకుల కొనుగోళ్లపై మరోసారి అనుమానాలు మొదలయ్యాయి. దీంతో గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో జరిగిన వ్యవహారాలే ఇప్పుడు మళ్లీ తిరగబోతున్నాయన్న మాట జిల్లా అంతా వినిపిస్తోంది. అయితే ఇతర పార్టీల అంశము పక్కనపెడితే.. ఈ తరహా వ్యవహారానికి పేరుగాంచిన వ్యక్తిగా ఖమ్మం జిల్లాకు చెందిన ఓ బిఆర్ఎస్ నేత ఉన్నారన్న ప్రచారం సాగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో నియోజకవర్గ బాధ్యతల పేరుతో కొత్తగూడెంలో మకాం పెట్టి బేరసారాల రాజకీయాలు నడిపిన తీరే ఇప్పుడు మళ్లీ గుర్తుకొస్తోందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. పార్టీ పనులు, మీటింగ్ లు అంటూ ఇక్కడే ఉండి ఇతర పార్టీలకు చెందిన నాయకులతో వరుస భేటీలు, వ్యక్తిగత చర్చలు నిర్వహించిన విషయం అప్పట్లో జిల్లావ్యాప్తంగా బహిరంగ చర్చగా మారింది. ఆ సమయంలో ఒక్కో నాయకుడికి రూ. 20 లక్షల నుంచి రూ. 30 లక్షల వరకు ధర కట్టి కొనుగోలు చేశారన్న ఆరోపణలు తీవ్రంగా వినిపించాయి. కొందరికి నగదు రూపంలో, మరికొందరికి భవిష్యత్తు హామీల పేరుతో ఈ బేరాలు జరిగినట్టు అప్పట్లో ప్రతి పల్లె మాట్లాడుకుంది. కేవలం నాయకుల కొనుగోళ్లకే రూ. 30 నుంచి రూ. 35 కోట్ల వరకు ఖర్చు పెట్టినట్టు రాజకీయ వర్గాల్లో కూడా విస్తృతంగా చర్చ జరిగింది. ఈ పరిణామాల ప్రభావంతో కొత్తగూడెం జిల్లా రాజకీయాలు అప్పట్లో పూర్తిగా గందరగోళంలోకి వెళ్లాయి. ఆ ఎన్నికలలో ఒక్కసారిగా కొందరు నాయకులు మౌనంగా మారడం, మరికొందరు పార్టీలు మార్చడం, చివరకు ఆశలు నిలవక తిరిగి వెనక్కి వెళ్లడం వంటి పరిణామాలు కూడా చోటు చేసుకున్నాయి. అసలు ఎవరు ఏ పార్టీలో ఉన్నారు, ఎవరు ఏ వైపు మద్దతిస్తున్నారుఅన్న అంశాలు ప్రజలకు కూడా అర్థం కాని పరిస్థితి అప్పట్లో నెలకొంది. ఆ సమయంలో సిద్ధాంతాలు, రాజకీయ విలువలు అన్నీ పక్కనపడి డబ్బే రాజకీయ దిశను నిర్ణయించిందన్న విమర్శలు బలంగా వినిపించాయి. మా జీవితాంతం కమ్యూనిస్టులమే అనే ఆశయంతో ఉన్న కొందరు నాయకులు కూడా ఈ రాజకీయ ఆటలో చిక్కుకొని చివరకు భంగపడ్డారు. అప్పటి ఈ బేరసారాల వ్యవహారం జిల్లా రాజకీయాల్లో పెద్ద చర్చగా నిలిచినా, ఆ పార్టీ అభ్యర్థి మాత్రం కనీసం పోటీలో నిలవలేకపోయాడన్న వ్యాఖ్యలు కూడా అప్పట్లో వినిపించాయి. అయితే ఇప్పుడు కార్పొరేషన్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, అప్పటి ఖమ్మం నేతనే మళ్లీ కొత్తగూడెంపై దృష్టి పెట్టినట్టు సమాచారం రావడంతో పాత అనుభవాలే ప్రజలకు గుర్తుకొస్తున్నాయి. దీంతో అప్పట్లో మకాం పెట్టి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి చేసిన అనైతిక రాజకీయాలే ఇప్పుడు కూడా పునరావృతమవుతాయా..? మళ్లీ నాయకుల కొనుగోళ్లు, బేరసారాల రాజకీయాలు మొదలవుతాయా..? అన్న ప్రశ్నలు పాల్వంచ, వయా.. కొత్తగూడెం, సుజాతనగర్ వరకు వినిపిస్తున్నాయి.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి



## కుంజ వారసురాలిగా..
# మేయర్ బరిలో..

కాంగ్రెస్ పార్టీ నుంచి అవకాశం లభిస్తే 58వ వార్డు నుంచి పోటీ చేసి, అవసరమైతే మేయర్ పదవికి కూడా పోటీలో నిలబడతానని కుంజ కవిత (ఎం.ఏ., బి.ఈడ్.) ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం కొత్తగూడెంలోని అనే నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. రాజకీయంగా తనకు బలమైన నేపథ్యం, అనుభవం ఉందని ఆమె స్పష్టం చేశారు. తన తండ్రి కుంజ బిక్షం గతంలో బూర్గంపహాడ్ నియోజకవర్గం నుంచి సీపీఐ అభ్యర్థిగా 1989, 1994 ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారని ఆమె గుర్తుచేశారు. ఆ నేఫద్యంలో ప్రజా సమస్యలపై పోరాటం, ప్రజలతో మమేకమై పనిచేయడం తనకు చిన్ననాటి నుంచే అలవాటుగా వచ్చిందని తెలిపారు.

● కొత్తగూడెం, ప్రజాజ్యోతి

కాంగ్రెస్ నుంచి అవకాశం ఇస్తే మేయర్ బరిలో ఉంటా : కుంజ కవిత

2 లో..

## 82బిజిఎల్ సెల్స్ స్వాధీనం



చర్ల, జనవరి 19, (ప్రజాజ్యోతి): ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లాలోని నక్సల్ ప్రభావిత సున్నితమైన ప్రాంతాలలో బలమైన భద్రతా ఏర్పాట్లను నిర్వహించే లక్ష్యంతో, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ రాబిన్సన్ గుడియా (ఐపీఎస్), ఐటిబిపీ 53వ బెటాలియన్ కమాండర్ శ్రీ సంజయ్ కుమార్, సెకండ్ కమాండ్ ఆఫీసర్

మిగతా 2 లో...



## గ్రామాల అభివృద్ధిలో ...
# సర్పంచుల పాత్ర కీలకం

- పల్లెల్లో పర్యాటక అభివృద్ధితో ఆర్థిక ప్రగతి సాధ్యం
- గ్రామపంచాయతీ సర్పంచుల శిక్షణ తరగతుల్లో
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

పాల్వంచ: కొత్తగూడెం కలెక్టరేట్: జనవరి 19: ప్రజాజ్యోతి: గ్రామాల సమగ్ర అభివృద్ధిలో గ్రామపంచాయతీ సర్పంచుల పాత్ర కీలకమని, ప్రభుత్వం అందిస్తున్న నిధులను నియమ నిబంధనలకు అనుగుణంగా వినియోగించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సర్పంచులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (కెఎస్ఎం ఓల్డ్ క్యాంపస్)లో ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని




మొత్తం 471 మంది గ్రామపంచాయతీ సర్పంచులకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని విడతల వారీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులు 19-01-2026 నుండి 23-01-2026 వరకు, 03-02-2026 నుండి 07-02-2026 వరకు

మిగతా 2 లో...

## కుంజ వారసురాలిగా.. మేయర్ బరిలో..

(మొదటి పేజీ తరువాయి...)

బలమని కుంజ కవిత పేర్కొన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో స్థానిక సంస్థల్లో ప్రజలకు నేరుగా జవాబుదారీగా పనిచేసే నాయకత్వం అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా పట్టణ స్థాయిలో పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, పేదల గృహ సమస్యలు, మహిళల భద్రత వంటి అంశాలపై సమగ్ర దృష్టి అవసరమని అన్నారు. అందుకే ప్రజలకు నేరుగా సేవ చేసే అవకాశమున్న మెయెర్ బాధ్యత తీసుకునేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి పనిచేసే పార్టీ అని.. ఆ పార్టీ విధానాలు, సిద్ధాంతాలు తనకు దగ్గరగా ఉన్నాయని తెలిపారు. పార్టీ పెద్దలు, స్థానిక నాయకులు తనపై నమ్మకం ఉంచి అవకాశం ఇస్తే, 58వ వార్డు నుంచి పోటీ చేసి ప్రజల మధ్యకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. అలాగే పార్టీ అవసరమనుకుంటే మేయర్ పదవికి కూడా పోటీలో నిలబడేందుకు వెనుకాడబోనని చెప్పారు. మహిళలకు రాజకీయాల్లో మరింత ప్రాతినిధ్యం రావాల్సిన అవసరం ఉందని, స్థానిక పాలనలో మహిళా నాయకత్వం బలపడితే పాలన మరింత మానవీయంగా మారుతుందని కుంజ కవిత అభిప్రాయపడ్డారు. ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యలను నేరుగా వినే నాయకత్వమే తన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.

## 82బిజిఎల్ సెల్స్ స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి...)

సంజయ్ కుమార్ భరద్వాజ్ , డిప్యూటీ కమాండర్ శ్రీ ప్రశాంత్ సోనిల మార్గదర్శకత్వంలో నిరంతరము నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఆదివారం ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ 53వ బెటాలియన్ , డి ఆర్ జి ల సంయుక్త బృందానికి అడింగ్పార్–కుమెరాడి ప్రాంతంలోని అడవులలో నక్సల్ కొన్ని వస్తువులను దాచిపెట్టినట్లు రహస్య సమాచారం అందింది. అందిన సమాచారం ఆధారంగా, ఆ ప్రాంతంలో ఇంటెన్సివ్ సెర్చ్ ఏరియా డామినేషన్ ఆపరేషన్ ప్రారంభించబడింది. ఐటీబీపీ అడింగ్ పార్ ఇసంవే, కంపెనీ కమాండర్ శ్రీ ఆజాద్ , డి ఆర్ జి నుండి అసిస్టెంట్ సబ్ ఇన్ స్పెక్టర్ శ్రీ నరేంద్ర ఠాకూర్ నేతృత్వంలో ఈ ఆపరేషన్ జరిగింది. ఈ సెర్చ్ ఆపరేషన్ సమయంలో అడింగ్ పార్ కుమెరాడి అటవీ ప్రాంతాలలో అనుమానాస్పద ఫిల్మ్ (పాలిథిన్) కనిపించింది. ఆ ప్రాంతాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయగా ఈ సెర్చ్ సమయంలో నక్సలైట్ లు కాల్పులకు ఉపయోగించే 82 బి జి ఎల్ సెల్స్ ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సెర్చ్ సమయంలో ఆ ప్రాంతంలో పూర్తి నిఘా, కార్డనింగ్ భద్రతా ఏర్పాట్లు చేసారు అని మొత్తం ఆపరేషన్ శాంతియుతంగా సురక్షితంగా ముగిసింది అని పౌరుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత కోసం నిరంతర శోధన కార్యకలాపాలు గస్తీ నిఘా ద్వారా నక్సల్ ప్రభావిత ప్రాంతాలలో శాంతిభద్రతలను కాపాడటానికి ఐ టి బి పీ ,డి ఆర్ జి సమర్థవంతమైన చర్యలు తీసుకుంటూనే ఉంటాయి అని అధికారులు అన్నారు .

## ప్రభుత్వ పాఠశాలలో విద్యాభివృద్ధికి కృషి చేస్తాం...

- ♦ పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించిన పుష్పాల కుటుంబ సభ్యులు

**ములకలపల్లి, జనవరి 19, ప్రజాజ్యోతి:** ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తామని పుష్పాల కుటుంబ సభ్యులు వెంకన్న, చంద్రరావు అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పుష్పాల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్స్ ను సోమవారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తల్లిదండ్రులైన కీర్తిశేషులు పుష్పాల జగన్నాథం ఇందిరమ్మల జ్ఞాపకార్థం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా మండలంలోని నాలుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ ఉచితంగా అందిస్తున్నామని ప్రతి సంవత్సరం లానే మండల స్థాయిలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి కూడా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రముఖులు శనగపాటి సీతారాములు, మెహరామణి తాండ్ర బుచ్చిబాబు, కొండవీటి రాజారావు, పుష్పాల సాయి, కొండవీటి చంద్రశేఖర్, పూసగూడెం సర్పంచ్ భూక్య ధర్మ, ఎలమంచిలి సునీల్, సందకూరి జయంత్, శివ పాల్గొన్నారు.







# కుంజ వారసురాలిగా..
# మేయర్ బరిలో..

**కాంగ్రెస్ పార్టీ నుంచి అవకాశం లభిస్తే 58వ వార్డు నుంచి పోటీ చేసి, అవసరమైతే మేయర్ పదవికి కూడా పోటీలో నిలబడతానని కుంజ కవిత (ఎం.ఏ., బి.ఈడ్.) ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం కొత్తగూడెంలోని అనే నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. రాజకీయంగా తనకు బలమైన నేపథ్యం, అనుభవం ఉందని ఆమె స్పష్టం చేశారు. తన తండ్రి కుంజ బిక్షం గతంలో బూర్గంపహాడ్ నియోజకవర్గం నుంచి సీపీఐ అభ్యర్థిగా 1989, 1994 ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారని ఆమె గుర్తుచేశారు. ఆ నేపథ్యంలో ప్రజా సమస్యలపై పోరాటం, ప్రజలతో మమేకమై పనిచేయడం తనకు చిన్ననాటి నుంచే అలవాటుగా వచ్చిందని తెలిపారు.**

**కాంగ్రెస్ నుంచి అవకాశం ఇస్తే మేయర్ బరిలో ఉంటా : కుంజ కవిత**

ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో స్థానిక సంస్థల్లో ప్రజలకు నేరుగా జవాబుదారీగా పనిచేసే నాయకత్వం అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా పట్టణ స్థాయిలో పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, పేదల గృహ సమస్యలు, మహిళల భద్రత వంటి అంశాలపై సమగ్ర దృష్టి అవసరమని అన్నారు. అందుకే ప్రజలకు నేరుగా సేవ చేసే అవకాశమున్న మెయెర్ బాధ్యత తీసుకునేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి పనిచేసే పార్టీ అని.. ఆ పార్టీ విధానాలు, సిద్ధాంతాలు తనకు దగ్గరగా ఉన్నాయని తెలిపారు. పార్టీ పెద్దలు, స్థానిక నాయకులు తనపై నమ్మకం ఉంచి అవకాశం ఇస్తే, 58వ వార్డు నుంచి పోటీ చేసి ప్రజల మధ్యకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. అలాగే పార్టీ అవసరమనుకుంటే మేయర్ పదవికి కూడా పోటీలో నిలబడేందుకు వెనుకాడబోనని చెప్పారు. మహిళలకు రాజకీయాల్లో మరింత ప్రాతినిధ్యం రావాల్సిన అవసరం ఉందని, స్థానిక పాలనలో మహిళా నాయకత్వం బలపడితే పాలన మరింత మానవీయంగా మారుతుందని కుంజ కవిత అభిప్రాయపడ్డారు. ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యలను నేరుగా వినే నాయకత్వమే తన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

(మొదటి పేజీ తరువాయి...)



నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం ప్రారంభమైన తొలి విడతలో జిల్లాలోని 14 మండలాలకు చెందిన 237 మంది నూతన గ్రామ పంచాయతీ సర్పంచులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైందని అధికారులు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు గ్రామ పాలన, పరిపాలన విధానాలపై సమగ్ర అవగాహన కల్పించడమే ఈ శిక్షణ కార్యక్రమాల లక్ష్యమని అన్నారు. శిక్షణలో భాగంగా పంచాయతీ రాజ్ చట్టం, గ్రామ పాలనలో పాటించవలసిన విధులు, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, సర్పంచుల బాధ్యతలు, కర్తవ్యాలపై సవివరంగా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గ్రామపంచాయతీలకు అందే వివిధ అభివృద్ధి పథకాల నిధులను సక్రమంగా వినియోగించుకుని, ప్రజల మౌలిక అవసరాలైన తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్యుత్, ఆరోగ్యం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సర్పంచులకు సూచించారు. గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా రోడ్లు, వీధిదీపాలు, విద్యుత్ స్తంభాలు, పబ్లిక్ టాయిలెట్లు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు సక్రమంగా ఉన్నాయా లేదా సర్పంచులు నిరంతరం పర్యవేక్షించాలని, చిన్నారులు, బాలింతలకు పోషకాహారం సముచితంగా అందుతున్నదీ లేనిదీ పరిశీలించాలని సూచించారు. అలాగే అక్షరాస్యత పెంపుపై ప్రత్యేక దృష్టిసారించాలని తెలిపారు. పోస్ట్ ఆఫీస్‌లో ఖాతా తెరిచి సంవత్సరానికి రూ.500 చెల్లిస్తే ఇన్సూరెన్స్ లభించే ఎన్ఎస్‌పీఎస్ గ్రామస్తులు చేరేలా సర్పంచులు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పథకం ద్వారా కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో అంత్యక్రియల నిమిత్తం రూ.20,000 ఆర్థిక సహాయం లభిస్తుందని వివరించారు. జిల్లాలో అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నప్పటికీ సరైన ప్రచారం లేక అభివృద్ధికి దూరంగా ఉన్నాయని అన్నారు. ప్రతి సర్పంచ్ తమ గ్రామాల్లోని పర్యాటక ప్రదేశాలు, సహజ వనరులు, విశిష్టతలను విస్తృతంగా ప్రచారం చేస్తే అవి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెంది గ్రామాల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని తెలిపారు. సర్పంచులు కేవలం పంచాయతీ శాఖకే పరిమితం కాకుండా, గ్రామపంచాయతీలో జరిగే ప్రతి పనిలో అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని చొరవ తీసుకొని గ్రామాభివృద్ధికి నాయకత్వం వహించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో ఇప్ప, ఇప్పపువ్వు చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించాలని, దీని ద్వారా లక్షల రూపాయల ఆదాయం వచ్చే అవకాశముందని తెలిపారు. పశుసంపద పెంపుదలతో పాటు మేత సంపద సృష్టి జరిగి ప్రభుత్వ సబ్సిడీలు కూడా లభిస్తాయని వివరించారు. గ్రామాల్లోని 18 నుంచి 20 సంవత్సరాల లోపు నిరుద్యోగ యువతపై ప్రత్యేక దృష్టి సారించి, జిల్లా యంత్రాంగం నిర్వహించే ఇంటర్వ్యూలు, ఉపాధి అవకాశాలకు వారిని ప్రోత్సహించాలని, యువతను ప్రయోజకులుగా మార్చే దిశగా సర్పంచులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి , డీపీఓ సుధీర్, శిక్షణ డీపీఓ అనూష, డీఎల్పీఓలు ప్రభాకర్, రమణ, టీజీఐఆర్డీ సెంటర్ హెడ్ సుభాష్ చంద్ర గౌడ్, ట్రైనర్లు బన్సింగ్, రవీందర్ రెడ్డి, సునీల్ కుమార్, ముత్యాలరావు, హజ్‌రత్ వలి, ఏపీవో రంగ, ఎస్‌బీఎం రేవతి, డిటిఎం సందీప్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# లేగ ఆవు దూడల అక్రమ రవాణా దారులు అరెస్ట్





- వెంకటాపురం వద్ద వాహన తనిఖీతో స్వాధీనం చేసుకున్న అశోక లేలాండ్ మినీ ట్రక్

**అన్నపురెడ్డిపల్లి, జనవరి 19, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాపురం క్రాస్ రోడ్ వద్ద ఉదయం 9 గంటలకు వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో, 06 లేగ ఆవు దూడలను అక్రమంగా రవాణా చేస్తున్న ఇద్దరు మగ వ్యక్తులను ఎస్సై విజయ సింహారెడ్డి నేతృత్వంలోని పోలీస్ సిబ్బంది అరెస్ట్ చేశారు. వారి వద్ద ఒక అశోక లేలాండ్ మినీ ట్రక్‌ను స్వాధీనం చేసుకున్నారు.విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం, ఈ ఇద్దరు వ్యక్తులు అన్నపురెడ్డిపల్లి మండలంలోని పరిసర గ్రామాల్లో రైతుల నుండి తక్కువ ధరకు లేగ ఆవు దూడలను కొనుగోలు చేసి, వాటిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరువూరు సంత ద్వారా హైదరాబాద్‌లోని కబేళాలకు అధిక ధరలకు విక్రయించేందుకు అశోక లేలాండ్ మినీ ట్రక్‌లో అక్రమం గా తరలిస్తున్నట్లు తెలిసింది.ఈ ఘటనలో ఎస్సై విజయ సింహారెడ్డి నేతృత్వంలోని పోలీసులు ఆపరేషన్ నిర్వహించారు. వాహనాన్ని, రెండు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.


## రైతు కమిషన్ చైర్మన్ ను కలిసిన ఎమ్మెల్యే





**ఇల్లందు, జనవరి 19, ప్రజా జ్యోతి:** హైదరాబాద్ అదర్శ నగర్ లోని బుర్గుల రామకృష్ణ రావు భవన్ లో సోమవారం రైతు కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డిని ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఇల్లందు నియోజకవర్గంలో రైతుల పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం మార్కెటింగ్ పర్యవేక్షణ ఇంజనీర్ (అఫీషియెటింగ్) రంగు లక్ష్మణ్ గౌడ్ ను కలి సి రైతుల సౌకర్యార్థం ఇల్లందు మార్కెట్ పరిధిలో చేపట్టబోయే నూతన నిర్మాణాల పనులను త్వరితగతిన ప్రారంభించేలా చూడాలని కోరారు. వారు అనుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ డైరెక్టర్లు రాంరెడ్డి గోపాల్ రెడ్డి, సపావట్ రాములు నాయక్, ఇల్లందు మార్కె ట్ కమిటి చైర్మన్ బానోత్ రాంబాబు, పోలారం గ్రామ ఉప సర్పంచ్, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకుడు ధారవత్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం




**బూర్గంపహాడ్, జనవరి 19, (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలుస్తుందని, వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 39 మంది అన్నదాతలకు 7 రోటోవేటర్లు, ఒక పవర్ టిల్లర్, 22 పవర్ స్ప్రేయర్లు, రెండు గడ్డిచుట్టే యంత్రాలు, ఆరు కల్టివేటర్లు తదితర వ్యవసాయ పనిముట్లు, యంత్రాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఎమ్మెల్యే సుమారు రూ.28 లక్షల విలువైన వ్యవసాయ పరికరాలు, యంత్రాలు అర్హులైన లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పాయం మాట్లాడుతూ వ్యవసాయ సాగు ఖర్చు తగ్గించి, దిగుబడిని పెంచే ఉద్దేశ్యంతో ప్రభుత్వం సబ్సిడీతో అందించే వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆధునిక సాగులో ముందడుగు వేసేలా రైతులు యంత్రాలు, పనిముట్లు ఉపయోగించి కూలీల కొరతను అధిగమించి సాగులో లాభాలు సాధించాలన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని, అర్హులందరికీ సబ్సిడీ పథకాలు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏడీఏ తాతారావు, ఎంపీడీవో జమలారెడ్డి, ఏవో శంకర్, ఏఈవో పవన్, ఉపసర్పంచ్ వెంకన్న, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎంపీపీ కైపు రోశిరెడ్డి, భజన సతీష్, ప్రసాద్, పటాన్ఖాన్, వారాల వేణు, కైపు లక్ష్మినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏరియాలో డబ్ల్యూపిఎస్ జిఏ వార్షికోత్సవ వేడుకలు

**కొత్తగూడెం సింగరేణి, జనవరి 19 – ప్రజాజ్యోతి:** సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో ఆర్‌సిఓఏ క్లబ్, రుద్రంపూర్ లో మంగళవారం సాయం త్రం 7 గంటలకు డబ్ల్యూపిఎస్ జిఏ వార్షికోత్సవం నిర్వహించుకోబడునని ఏరి యా జీఎం షాలేం రాజు అన్నారు. కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో డబ్ల్యూపిఎస్ జిఏలో




భాగంగా నిర్వహించిన డెపార్ట్మెంటల్ క్రీడలలో పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు, క్రీడామణులకు బహుమతులు బహుకరించబడునని, డిపార్ట్మెంట్ క్రీడాలలో పాల్గొని విజేతలుగా గెలుపొందిన క్రీడాకారులు మరియు క్రీడామణులు డబ్ల్యూపిఎస్ జిఏ వార్షిక దినోత్సవ వేడుకలలో పాల్గొ న్ని వారికీ కేటాయించిన బహుమతులను తీసుకోవాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ పత్రికా ప్రకటనలో భాగంగా తెలియజేయడం జరిగింది.

## చలో ఇల్లెందులో జనవరి 20వ తేదీ భారీ ప్రదర్శన,సభను జయప్రదం చేయండి

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ



**టేకులపల్లి,జనవరి 19,ప్రజాజ్యోతి :** భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల ఆవిర్భావం సందర్భంగా ఇల్లందులో జనవరి 20వ తేదిన ప్రదర్శన ఐతా ఫంక్షన్ హాల్ లో జరిగే సభను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ నాయకులు నోముల భానుచందర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమంలో ఎంతోమంది తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారని ఎన్నో ఉద్యమాలను నిర్మించిందని కూడు గూడు నీడ కోసం ఎన్నో ఉద్యమాలు చేసి సాధించి పెట్టిందని తెల్ల బట్టల వాళ్ళను చూస్తే భయపడ్డా ఆదివాసీలను చైతన్యవంతం చేసి ఫారెస్టు భూస్వాములను వ్యతిరేకించి లక్షలాది ఎకరాల భూమిని పంచిపెట్టిన చరిత్ర ఎర్రజెండాకు ఉందని ఆయన అన్నారు.అట్టి భూములకు పట్టాలు సాధించిపెట్టిందని ఎన్నో గ్రామాలకు విద్యాలయాలు నిర్మించిందని వైద్యం రవాణా రోడ్లు నిర్మించిందని వారు గుర్తు చేశారు. ఉన్నత చదువులు చదివి ఉన్నత కుటుంబాలలో జన్మించి ఉన్నతమైన ఉద్యోగాలని వదిలేసి ఈ ఉద్యమంలో పేద ప్రజల కోసం నూతన ప్రజాస్వామ్య విప్లవం కోసం ఎన్నో పోరాటాలు చేశారని ఆయన అన్నారు. నిజాం నవాబు కు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటం శ్రీకాకుళం గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలు నిర్మించిందని కూలిరేట్లను పెంచిందని కార్మికులను ఐక్యం చేసి కార్మిక హక్కులను కాపాడడంలో ప్రధాన పాత్ర పోషించిందని వారు అన్నారు.ప్రధానంగా ఏజెన్సీలో ఆదివాసి చట్టాలను అమలు చేయించడంలో తమ వంతు పాత్రను తమ ప్రాణాలను లెక్కచేయకుండా అమలు చేయించగలిగారని అది ఒక ఎర్రజెండాకే సాధ్యమని వారు అన్నారు. ఎన్నో ఏండ్లుగా వెనుకబడిన తెలంగాణను సాధించడంలో విఫలమైన బూర్జువా పార్టీలను పక్కనపెట్టి ఎర్రజెండా ఎత్తుగడతో తెలంగాణను సాధించడంలో తన వంతు ప్రధాన పాత్ర పోషించిందని అదే విధం గా నిరుద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించిందని వారు అన్నారు.భారత దేశంలో ఎర్రజెండా పాత్ర మరువలేనిది.భారత ఉద్యమంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ ఇప్పటివరకు పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడి సాధిస్తూనే ఉందని అలాంటి ఉద్యమాలను నెమరు వేసుకుంటూ భవిష్యత్తు కర్తవ్యాలను నిర్మించడం కోసం ప్రజా ఉద్యమాలను ఎలా నిర్మించాలో అంచనా వేసుకోవడం కోసం జనవరి 20 న ఇల్లెందులో జరిగే సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సభకు ముఖ్య వక్తులు గా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వేములపల్లి వెంకటరామయ్య, ఆవునూరి మధు, జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు,జిల్లా కార్యదర్శి వర్గసభ్యులుజె.సీతారామయ్య,ఇల్లెందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు పాల్గొని ప్రసంగిస్తారని వారు తెలియజేశారు.

## టేకులపల్లిలో జనవరి 22వ తేదీన పుస్తక ప్రదర్శన



**టేకులపల్లి,జనవరి19,ప్రజాజ్యోతి:** టేకులపల్లి గ్రంధాలయ శాఖ ఆధ్వర్యంలో జనవరి 22వ తేదీన ఎమ్మార్వో కార్యాలయం నందు పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రంథపాలకుడు నాగయ్య ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రంథ పాలకుడు మాట్లాడుతూ పుస్తక ప్రదర్శన ముఖ్య ఉద్దేశ్యము గతంలో సంచార గ్రంథాలయాలు మొబైల్ రిక్షాలు ఉండేవి.ఎక్కడ ప్రజలు 50 మంది 100 మంది ఉంటారో.. అక్కడ ప్రజల దగ్గరకు వెళ్లి గ్రంథాలయాల పుస్తకాలు దినపత్రికలు అందించేవారు అని తెలిపారు.ఈ పుస్తక ప్రదర్శనలో కాంపిటీటివ్ పుస్తకాలు,చిన్నపిల్లల కథల పుస్తకాలు,నవలలు,పర్సనల్ డెవలప్మెంట్ పుస్తకాలు అందుబాటులో ఉంచబోతున్నాము అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కావున టేకులపల్లి మండలంలో ఉన్న ప్రజాప్రతి నిధులు,పుస్తక ప్రియులు, ఉపాధ్యాయ, ఉద్యోగ అధికారులు, విద్యార్థులు తప్పకుండా పుస్తక ప్రదర్శనకు రావాల్సిందిగా ఆయన కోరారు.

## ఐఈడి పేలి యువకుడు మృతి



**చర్ల, జనవరి 19:(ప్రజా జ్యోతి ):** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో నక్సలైట్లు అమర్చిన ప్రెజర్ ఐఈడీ పేలి యువకుడు మృతి చెందాడు. అతను కలప సేకరించడానికి అడవిలోకి వెళ్ళినప్పుడు ఆ ప్రెజర్ ఐఈడీ తగిలింది. ఆ శక్తివంతమైన పేలుడులో అతని రెండు కాళ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా అతను మరణించాడు. నివేదికల ప్రకారం, ఈ సంఘటన జనవరి 18న ఉసూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కస్తూరిపాడ గ్రామంలో అయి తా కుహ్రామి కస్తూరిపాడ అటవీ ప్రాంతం వైపు వెళుతుండగా మావోయిస్టులు అమర్చిన ప్రెజర్ ఐఈడీ పేలి గ్రామస్థుడి రెండు కాళ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా అతను మరణించాడు. ఈ సంఘటన తర్వాత, భద్రతా దళాలు ఆ ప్రాంతంలో నిరంతర శోధన ఆపరేషన్‌ను ప్రారంభించాయి. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా ఐ ఈ డి నిడియాక్టివేషన్ చర్యలు కూడా తీసుకుంటున్నారు అని అధికారులు అన్నారు .

# రామచంద్రునిపేట వీధులలో విద్యుత్ వెలుగులు



**టేకులపల్లి,జనవరి 19,ప్రజాజ్యోతి:** వీధులలో విద్యుత్ లైట్లు లేక ప్రజలు ఇబ్బందులను ఎదురుకోవద్దని లక్ష్యంతో బాన్వి ప్రహర్ష సేవా ఫౌండేషన్ ఫౌండర్ రేష్మా వారు ఏర్పాటు చేసిన నూతన విద్యుత్ లైట్లను సోమవారం ఎమ్మెల్యే సతీమణి కోరం లక్ష్మి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామచంద్రు నిపేట వెలుగులు నింపేందుకు బాన్వి ప్రహర్ష సేవా ఫౌండేషన్ ఫౌండర్ రేష్మా వారు వీధిదీపాలను ఏర్పాటు చేసినందుకు వారికి ఎమ్మెల్యే సతీమణి కోరం లక్ష్మి,కాంగ్రెస్ శ్రేణులు,గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. అలాగే అనారోగ్యంతో బాధ పడుతు న్న పడిగ కౌసల్య ఇంటికి వెళ్లి ఆమెను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కోయగూడెం మాజీ సర్పంచ్ కోరం ఉమా,కాంగ్రెస్ సీనియర్ నాయకులు సైదులు నాయక్, మధు రెడ్డి,మాజీ ఎంపీపీ భూక్య రాధ,రామచంద్రుని పేట సర్పంచ్ సువర్ణ,ఉపసర్పంచ్ రాఘవేంద్రరావు,యువనాయకుడు శివ మనోహర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# చింతపేట గ్రామంలో 'మన ఊరికి మన సర్పంచ్' కార్యక్రమం



**ములకలపల్లి, జనవరి 19, ప్రజాజ్యోతి:** మండలం లోని జగన్నాథపురం గ్రామపంచాయతీ పరిధి లోని చింతపేట గ్రామం లో సోమవారం 'మన ఊరికి మన సర్పంచ్' కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ కుంజా వినోద్ నిర్వహించారు. గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. గ్రామస్తులతో స్నేహపూర్వకంగా మాట్లాడుతూ గ్రామంలోని అంతర్గత వీధులు, స్వయంగా శుభ్రం చేశారు. పొలాలు సందర్శిస్తూ రైతులు, కూలీలతో మాట్లాడారు. దారి మధ్యలో మొక్కజొన్న చేనులో నీళ్లు పట్టుతున్న కూలీలను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ నేరుగా తమ వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకోవడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, 'మన ఊరికి మన సర్పంచ్' కార్యక్రమం గ్రామాభివృద్ధికి మరింత మెరుగుపడుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు పామర్తి కృష్ణ, వార్డు సభ్యులు వెంకటలక్ష్మి, మరీదు నాగు, సున్నం నాగేష్, మిడియం నారాయణ, కూరం రామకృష్ణ, పెనుబెల్లి వెంకటేష్, రామాచారి తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కిటకిటలాడిన బస్టాండ్

- **పల్లెల నుంచి పట్టణం బాట పట్టిన ప్రజలు**



**అశ్వారావుపేట, జనవరి 19, ప్రజా జ్యోతి :** అశ్వారావుపేట ఆర్ టిసి బస్టాం డ్ సోమవారం ప్రయాణికులతో కిటకిటలాడింది. సంక్రాంతి సెలవులు ముగియటంతో అధిక సంఖ్యలో విద్యార్థులు తమ సొంత ఊర్లో వదిలి పట్టణలకు బయలుదేరటానికి ఆర్ టిసి బస్టాండ్ ప్రాంగణానికి చేరుకున్నారు. పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని ఉద్యోగస్తులు, ప్రజలు తమ సొంత ఊర్లను వదిలి వృత్తి, ఉద్యోగల కోసం బయలుదేరడంతో ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం ప్రయాణికులతో నిండిపోయింది. సమయానికి బస్సులు రాకపోవడం, రద్దీకి అనుగుణంగా బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డా రు. ముఖ్యంగా బస్టాండ్ పాయింట్ల వద్ద వేచి ఉన్న ప్రయాణికులకు ఏమి జరుగుతుందో అర్థం కాలేదు. కొన్ని బస్సులు బస్టాండు లోపలికి వచ్చే ముందే ఆపేసి పాయింట్ లోకి వచ్చే ముందే ప్రయాణికులతో ఫుల్లుగా నిండిపోయి వచ్చాయి. ఈ విషయం తెలియని చాలా మంది ప్రయాణికులు బస్టాండ్ వద్ద గంటలు తరబడి వేచి ఉన్నారు. బస్సులు వస్తున్నాయి.. వెళ్తున్నాయి కానీ బస్సులో కాలు పెట్టే స్థలం కూడా లేకపోవడంతో మరో బస్సు కోసం వేచి ఉంటూ గంటల తరబడి బస్టాండ్ లోనే వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొంది. ఇక చేసేది లేక అతి కష్టం మీద రద్దీ బస్సులో ఎక్కువ మంది ప్రయాణికులు నిలబడే ప్రయాణం చేశారు. కొంతమంది బయట ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి ప్రయాణించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ పార్టీని ఆదరించాలి







**ఇల్లందు, జనవరి 19, ప్రజాజ్యోతి:** త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఇల్లందులోని 24 వార్డులలో జరిగిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీని ఆదరించాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ లు కోరారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మున్సిపల్ పరిధిలోని 1, 2, 4, 20, 21, 22, 23, 24 వార్డులలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో పయనించాలంటే మరో మారు గులాబీ జెండా ఎగరాల్సిందేనని పేర్కొన్నారు. ఇల్లందు మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరిగిందని, పట్టణాన్ని రూ. కోట్లతో అన్ని మున్సిపాలిటీల కంటే ఇల్లందును అగ్రభాగంలో నిలపడం జరిగిందని తెలిపారు. ఇల్లందు మున్సిపాలిటీగా ఏర్పడిన నాటి నుండి ఏ ప్రభుత్వ హయాంలో జరగని అభివృద్ధి కేవలం గులాబీ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని, ప్రతి ఇంటి ముందుకి అభివృద్ధిని ప్రతి ఇంట్లోకి సంక్షేమాన్ని తీసుకొచ్చిన ఘనత భారత రాష్ట్ర సమితి పార్టీదేనని, ప్రతి ఇంట్లోకి కళ్యాణ లక్ష్మి, ఆసరా పెన్షన్, కెసిఆర్ కిట్, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలు ప్రతి ఇంటికి అందాయని మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కళ్యాణ లక్ష్మితో పాటు ఇస్తానన్న తులం బంగారం ఏమైందని, ఆసరా పెన్షన్ రూ. 2000 నుంచి రూ. 4000 పెంచుతానన్న హామీ ఏమైందన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దాడులు, నిర్బంధాలతో కాలయాపన చేయడమే తప్ప ప్రజా సంక్షేమాన్ని మరిచి అభివృద్ధి గురించి పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. వార్డులలో ఎక్కడికక్కడ సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని, వార్డులలో గులాబీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎంత మేరా అభివృద్ధి జరిగిందో, కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎన్నో సమస్యలతో మున్సిపాలిటీలోని వార్డులు దర్శనమిస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, ఎస్. రంగనాథ్, పట్టణ టౌన్ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, మాజీ కౌన్సిలర్లు జెకె శ్రీనివాస్, కటకం పద్మావతి, తోట లలిత శారద, వాంకుడోత్ తార, కడకంచి పద్మ, నాయకులు పరుచూరి వెంకటేశ్వర్లు, అబ్దుల్ నభి, జాఫర్ హుస్సేన్, కుంట నవాబ్, నెమలి ధనలక్ష్మి, కొక్కు సరిత, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇల్లందులో బొమ్మల కొలువు





**ఇల్లందు టౌన్, జనవరి 19 ప్రజాజ్యోతి:** సంక్రాంతి సంబురాలను పురస్కరించుకొని ఇల్లందు ఏరియా మహిళా క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఇల్లందు ఏరియా సేవా మహిళా క్లబ్ అధ్యక్షురాలు వి. రమ అధ్వర్యంలో స్థానిక వైసిఓఏ క్లబ్ లో బొమ్మల కొలువు నిర్వహించారు. ఈ వేడుకలకు డైరెక్టర్ పీపీ సతీమణి విజయ వెంకటేశ్వరరావు, డైరెక్టర్ ఓపి సతీమణి మాలతీ సూర్యనారాయణ, డైరెక్టర్ ఈ అండ్ ఎం సతీమణి పద్మ తిరుమల రావు, కొత్తగూడెం, మణుగూరు, సత్తుపల్లి ఏరియాల సేవా మహిళా క్లబ్ అధ్యక్షురాళ్లు మధురవాణి, సుమ రామచందర్, లక్ష్మి శ్రీనివాస్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ బొమ్మల కొలువులో వెంకటేశ్వర స్వామి – పద్మావతి అమ్మవారి కళ్యాణ దృశ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంప్రదాయబద్ధంగా, సందేశాత్మకంగా బొమ్మల కొలువులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అంతరించిపోతున్న మన సంస్కృతిని యువతరానికి చేరవేసే గొప్ప మార్గమని పేర్కొన్నారు. అనంతరం మహిళలు రంగవల్లులు, సెట్టింగ్‌లను పరిశీలించి పూజలు నిర్వహించారు. ఆటపాటలతో సరదాగా గడిపారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా జిఎం వి. కృష్ణయ్య, ఎస్ఓటూ జిఎం రామస్వామి, ఏరియా ఇంజినీర్ నరసింహరాజు, సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, విటిసి మేనేజర్, వైసిఓఏ క్లబ్ ఇంచార్జ్ పి. మహేశ్వర్, మహిళా క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారం ప్రారంభించిన ముద్రగడ వంశీ





**ఇల్లందు, జనవరి 19, ప్రజాజ్యోతి:** త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 7వ వార్డు నుండి తాను పోటీ చేస్తున్నానని సోమవారం టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. వార్డు ప్రజలందరూ ఆశీర్వదించి ఓట్లు వేసి తను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తాను స్థానికంగా ఉన్నప్పటికీ గతంలో రిజర్వేషన్ మారడంతో రెండుసార్లు వేరే వార్డు నుండి పోటీ చేయడం జరిగిందని, ఈసారి స్థానికంగా 7వ వార్డులో అవకాశం ఉండడం, రిజర్వేషన్ జనరల్ రావడంతో పోటీ చేస్తున్నట్టు తెలిపారు. 7వ వార్డులో నిరంతరం అందుబాటులో ఉంటూ చాలావరకు సహాయ సహకారాలు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉన్నానని కౌన్సిలర్ గా గెలిస్తే తప్పకుండా వార్డు సమస్యలు పరిష్కరిస్తానని స్పష్టం చేశారు. వార్డులో పర్యటిస్తుంటే ప్రజల్లో నుంచి మంచి స్పందన వస్తుందని తాను గెలుస్తానని నమ్మకం ఉందని ఆశ భావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి నగర్ సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి దేశవత్ శ్రీహరి, టీడీపీ సీనియర్ నాయకులు కారు నర్సన్న, అయ్యోరి నాగరాజు, దాసరి గోపాలకృష్ణ, కడారి నటరాజ్, గోగేలా రాజేష్, దేవరకొండ నవీన్, ముక్కు శ్రీవెద్, బాసాని నవీన్, బాసాని ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.